క్లుప్తంగా

ఎన్నికల కమిషన్ నిర్ణయం వృద్ధులకు శాపం

- ఈసీ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలంటున్న వలంటీర్లు
- రాజీనామా ప్రకటించిన 19 మంది



విలేకరులతో మాట్లాడుతున్న గ్రామ వలంటీర్లు

గాండ్లపెంట: ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ తీసుకోడానికి తీవ్ర ఇబ్బందులు పడతారని, ఈసీ నిర్ణయం అవ్వాతాతలకు శాపంగా మారుతుందని మండల కేంద్రంలోని గ్రామ వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షతో చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్ కుమార్‌తో వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారన్నారు. వారి ఒత్తిడికి తలొగ్గిన కమిషన్ తమను పింఛన్లు పంపిణీ చేయకుండా తీసుకున్న నిర్ణయం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సేవాభావంతోనే పని చేసే తమ సేవలు అవసరం లేదని ఈసీ నిర్ణయించడంతో గాండ్లపెంట గ్రామ సచివాలయంలో 19 మంది ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, బీసీ సెల్ రాష్ట్రఉపాధ్యక్షుడు నరసింహగౌడ్, రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి బహువుద్దీన్, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, స్థానిక ఎంపీటీసీ ఇక్బాల్ ఖమర్‌జహాన్, మాజీ కోఆప్షన్‌సభ్యుడు సికిందర్, మాజీ డైరెక్టర్ ఫరూక్, ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

'నవోదయ'కు విద్యార్థుల ఎంపిక



జయంత్

ఓడీచెరువు: 2024-25కు సంబంధించి నవోదయ విద్యాలయ ప్రవేశానికి బి.జయంత్(హాల్ టికెట్ నం.1056515) ఎంపికైనట్లు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత ఎం.ఫక్రుద్దీన్ తెలిపారు. అలాగే వశిష్ఠ స్కూల్ నుంచి లక్ష్మీప్రసన్న ఎంపికైంది.

సన్మానం

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన సుబ్బరాయుడును ఆదివారం నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. సర్వీసులో ఒక్క రిమార్కుకూడా లేకుండా విధులు నిర్వహించారని ఆయన సేవలను ఉద్యోగులు కొనియాడారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ హరిమోహన్, ఎన్ఎంయూ ఉపాధ్యక్షులు ఎస్వీ రమణ, నాయకులు రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, బైరిశెట్టి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఓటర్లను అభ్యర్థిస్తున్న పూల శ్రీనివాసులురెడ్డి

తలుపుల: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదివారం సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నేత కుర్లి శివారెడ్డి కోరారు. ఆదివారం వారు సిద్దుగూరిపల్లిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ క్రిష్ణ, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిలియంట్ స్కూల్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలు



విద్యార్థుల నృత్య ప్రదర్శన

ధర్మవరం రూరల్: పట్టణంలోని బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంఈఓ గోపాల్ నాయక్, జబర్దస్త్ నెమలి రాజు హాజరయ్యారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా వుందని పాఠశాల వ్యవస్థాపకులు సీవీ శేషు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి ఆయన మెమొంటోలతో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

దుకాణాల దగ్ధం

పావగడ: తాలూకాలోని అరసికెరె పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగళవాడలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదు అంగళ్లు దగ్ధమయ్యాయి. శనివారం అర్ధరాత్రి బస్టాండ్ పక్కన నాగరాజుకు చెందిన పెట్టె అంగడికి దుండగులు నిప్పుపెట్టారు. అందులోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న మరో నాలుగు దుకాణాలను మంటలు వ్యాపించాయి. దాదాపు రూ.10 లక్షల ఆస్తినష్టం సంభవించిందని బాధితులు వాపోయారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందాం





టీడీపీ, జనసేన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ
- కొత్తచెరువులో టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో 300 మంది చేరిక

కొత్తచెరువు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవడం ద్వారా సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో నాగులకనుమ వద్ద నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎస్ఎల్‌వీ ఫంక్షన్ హాల్ జరిగిన సమావేశంలో ఆయన ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి మాట్లాడారు. పేదలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్నికల్లో జగనన్న 99 శాతం అమలు చేశారన్నారు. అదే చంద్రబాబు 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చి ప్రజలను మోసగించారన్నారు. కొత్తచెరువు బీసీకాలనీలో 14 ఎకరాల మాన్యం భూమిని ఇంటి పట్టాల పేరుతో మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి, కొత్తచెరువుకు చెందిన ఓ దొంగ రూ.5 కోట్ల పేదల సొమ్ము దోచుకున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 920 మందికి ఇళ్ల స్థలాలతోపాటు 2300 ఇళ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

మండల కేంద్రంతో పాటు నాగిరెడ్డిపల్లి, మైలేపల్లి, తిరుమలదేవరపల్లి, లోచర్ల, కొడపగానిపల్లికి చెందిన 300 మంది టీడీపీ, జనసేన నుంచి కాపు కార్పొరేషన్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ సూరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు, పార్టీలో చేరిన వారిలో గుండా వేణుగోపాల్, నరేష్, ఆకుల శ్రీనివాసులు, పరమేష్, సంజీవప్ప, గోపాల్, ఆలుకుంట్ల పెద్దన్న, మైలేపల్లి చిరంజీవి, నారాయణమ్మ, పాపమ్మ, తలమర్ల అంజి, నారాయణస్వామి, నాగేంద్ర, పాపమ్మ, జయచంద్ర, సందీప్‌రెడ్డి, మనేరు గోపాల్, సరస్వతి తదితరులు ఉన్నారు, కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ బోయ ఇంద్రజ, మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహాసంఘం చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ గాయత్రీ, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, మాజీ జెడ్పీటీసీ మహాలక్ష్మి, సర్పంచ్ నాగరాజు, వైస్ ఎంపీపీ సరళ, నాయకులు తలమర్ల రెడ్డప్పరెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు అంగడిసోమశేఖర్‌రెడ్డి, అంగడి సత్తి, పాదయాత్ర వాల్మీకి శంకర్, టౌన్ కన్వీనర్ భాస్కర, మాజీ ఎంపీపీ నారాయణ, ఉప సర్పంచ్ యుగంధర్, వెంకటరాముడు, ఎల్లప్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మరోసారి సీఎం కావడం తథ్యం



బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లింలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్

తనకల్లు: ఎన్నికల్లో ప్రజల దీవెనలతో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. టీ. సదుంలో టీడీపీకి చెందిన 30 ముస్లిం కుటుంబాలు ఆదివారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి మక్బూల్ అహ్మద్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి రావాల్సిందేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌తో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి నచ్చి వైఎస్సార్ సీపీలో చేరినట్లు రియాజ్‌ఖాన్, రహంతుల్లా, ఖలంధర్, కాలేషా, మస్తాన్, ఖాసీం పీరా, అబ్బాస్, ఖాసీం, ఇంతియాజ్, సాధిక్, ఖలందర్, బాబా, నూర్, ఖాజా, బషీర్, మాబు, ఆరీఫ్, వాసీం, ఖాదర్‌వలి, షేక్షా, నాసురుద్దీన్, ముబారక్, బాబ్‌జాన్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత చిన్నపరెడ్డి, గ్రామ కన్వీనర్ గౌస్‌పీర్, రెడ్డిపీరా, నజీర్, ఆదిశేషారెడ్డి, హేమశేఖర్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: పట్టణానికి చెందిన బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షారుక్ ఆదివారం డిష్ చంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, అడ్వకేట్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: సంజీవపల్లి కి చెందిన టీడీపీ కార్యకర్తలు కుసుమాకర్ చౌదరి, మధుసూదన్ చౌదరి వైఎస్సార్‌సీపీ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి మండెం రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తన కార్యలయంలో వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

తలుపుల: బాలిరెడ్డిపల్లికి చెందిన టీడీపీ నేత శివ వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నేత కుర్లి శివారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాడు. ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తన కార్యాలయంలో శివకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. శివ మాట్లాడుతూ ఎంతోకాలం నుంచి టీడీపీలో పని చేస్తున్నా పార్టీలో ఏ మాత్రం గుర్తింపు లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి ఉన్నారు.



నల్లచెరువు: టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్ అహ్మద్

బస్సుయాత్ర విజయవంతం చేద్దాం

బత్తలపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బత్తలపల్లిలో ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరులు విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని సంజీవపురం నుంచి సోమవారం బస్సుయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8.30కు బత్తలపల్లి కూడలికి చేరుకుంటుందన్నారు. ముదిగుబ్బకు ఉదయం 10.30, మలకవేముల క్రాస్‌కు 11 గంటలకు రోడ్‌షో నిర్వహిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవి నారాయణరెడ్డిలు కోరారు. ఆదివారంవ వారు విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలన్నారు. నాయకులు చంద్రాయుడు, భాస్కర్, కిరణ్‌మోహన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బైక్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు భక్తవత్సలరెడ్డి, అశోక్‌రెడ్డి, సానే జనార్ధన్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా నాయకులు బీఎస్ తబ్రేజ్ మాట్లాడుతూ పీవీఆర్ గ్రాండ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సీఎం వైఎస్‌జగన్ హాజరవుతారన్నారు. అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వినోద్‌కుమార్, డీటీ పల్లి సర్పంచ్ సురేష్‌రెడ్డి, మండ్లిపల్లి భాస్కర్‌రెడ్డి, సమరసింహారెడ్డి, షామీర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జననేత కోసం అర్ధరాత్రి దాకా..

- బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేసిన సీఎం
- మార్మోగిన జగన్నినాదం



యర్రాయపల్లి వద్ద గ్రామస్తులకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర మండలంలోని యర్రాయపల్లి వద్దకు శనివారం అర్ధరాత్రి చేరుకుంది. శనివారం రాత్రి 7.30 గంటలకు చేరుకుంటారని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సమయం ఎంతైనా సరే తగ్గేదేల్యా అన్నట్లు వృద్ధులు, చిన్నారులతోపాటు గ్రామస్తులు రోడ్డు సమీపంలోనే గడిపారు. ఎట్టకేలకు రాత్రి 11.40 గంటలకు బస్సుయాత్ర బస్సు చేరుకోగానే వారిలో ఒక్కసారిగా జై..జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బస్సుకు అడ్డుపడ్డారు. సమయం లేదంటూ బస్సులో నుంచే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం చేయగా తమకు కనబడాల్సిందేనంటూ పట్టుబట్టారు. దీంతో బస్సు డోర్ వద్దకు వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మరికొందరు సెల్ఫీలు తీసుకున్నారు. అక్కడ నుంచి సంజీవపురం వద్దకు రాగానే అక్కడ కూడా ప్రజలు రోడ్డు పైకి వచ్చారు. దీంతో అక్కడా డోర్ వరకు వచ్చి అభివాదం చేశారు. సమయం లేదంటూ ముందుకు సాగగా..జై..జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడ నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న విడిది కేంద్రం వద్దకు 11.50కు చేరుకున్నారు. అంతకు ముందే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను చూడాలనే బలమైన కోరికతో వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు రాత్రి బస శిబిరం వద్దకు చేరుకున్నారు. నాయకులను, కార్యకర్తలను సీఎం జగన్ ఆత్మీయంగా పలకరించారు. ఆదివారం బస్సుయాత్రకు విరామం కావడంతో ఉదయం నుంచి కార్యకర్తలు, అభిమానులు బస శిబిరం వద్దకు చేరుకుని తిరిగి వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి బస్సుయాత్ర ప్రారంభం కానుంది.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతురుకు తీవ్రగాయాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కాలేజి సర్కిల్‌లో ఆదివారం ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో తండ్రి, కూతురుకు తీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. కనగానపల్లి మండలం నర్సంపల్లికి చెందిన చాంద్‌బాషా తన కూతురు సానియాతో పని నిమిత్తం ధర్మవరానికి వచ్చారు. పని పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కాలేజి సర్కిల్ వద్ద టూవీలర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీకూతురుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తర్వాత వారిని అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పాలిసెట్‌కు నేటి నుంచి ఉచిత శిక్షణ

కదిరి అర్బన్: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టెన్త్ పరీక్షలు రాసిన విద్యార్థులకు సోమవారంనుంచి పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. నారాయణ ఆదివారం తెలిపారు. సోమవారం నుంచి ఈనెల 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. వివరాలకు 9010222175, 9491781677 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

పుట్టపర్తి అర్బన్: సుబ్బరాయనిపల్లిలో నిర్మించనున్న రామాలయానికి గ్రామానికి చెందిన పాములపాటి నారాయణప్ప, లక్ష్మినరసమ్మల కుమారుడు మనోహర్ రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు పూజలు చేశారు. మాజీ సైనికుడు మహానంద, మేకల నరసింహులు, బయపరెడ్డి, శంకరప్ప, రాజప్ప, కేశవ, జయచంద్ర, హరీష్, జయరామిరెడ్డి, చౌడప్ప, గోపాల, క్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా దాతను ఘనంగా సన్మానించారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



ప్రసంగిస్తున్న పాల్‌రాజన్

బత్తలపల్లి: మండలవ్యాప్తంగా ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రీస్తు ఆరాధన మందిరంలో పాల్‌రాజన్, ఎల్ఈఎఫ్ చర్చిలో పాల్, సుదర్శన్ చర్చిలో సుదర్శన్, బేతనీయ ప్రార్థనామందరంలో ప్రతాప్, రివైవల్ చర్చిలో రూపాసుహాసిని క్రీస్తు సందేశాలను వినిపించారు. గుమ్మళ్ళకుంట, తంబాపురం, సంగాల, నెత్తివారంపల్లి, ముష్టూరు, సంజీవపురం, మాల్యవంతంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆయా చర్చిల్లో విందు ఏర్పాటు చేశారు.

కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు నాగేంద్ర 57 మందికి పరీక్షలు చేసి 32 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. నారాయణరెడ్డి తన భార్య ఇంటూరి సరోజమ్మ జ్ఞాపకార్థం కుమారుడు పురుషోత్తంరెడ్డి సహకారంతో శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు మోహన్‌దాస్, కార్యదర్శి రాజగోపాల్‌లు తెలిపారు. లయన్స్‌క్లబ్ కోశాధికారి వేణుగోపాలాచార్యులు, రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, ముక్తాపురం కృష్ణ, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన జగనన్నతోనే సాధ్యం



కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వారు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 24వ వార్డులో టీడీపీ నుంచి 105 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం: నవరత్నాల సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచిన సీఎం జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 24వ వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో టీడీపీ నుంచి 105 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలోకి చేరిన కోడిగుడ్ల సుబ్బయ్య, చింతా ఆదిశేషు, చింతా వెంకటేశ్, మాలగుండ్ల నారాయణస్వామి, షేక్ కరీం, నరాల నాగరాజు, బుక్కపట్నం మల్లేష్, బెస్త మనోహర్, పామాల సూరి, బోయ ముత్యాలు, గంటపార సద్దప్పలతో పాటు 105 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి సీఎంగా జగనన్న బాధ్యతలు చేపట్టాక ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. కరోనా కష్టకాలంలోనూ జగనన్న అండగా నిలబడి ప్రతి ఒక్కరికి సాయం అందించారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు.

పింఛన్లను ఆపించిన దుర్మార్గుడు చంద్రబాబు

వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందిస్తుంటే ఓర్వలేని చంద్రబాబు ఈసీకి ఫిర్యాదు చేసి పింఛన్ల ఇంటి వద్ద పంపిణీ చేయకుండా దుర్మార్గంగా వ్యవహరించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. వృద్ధులు, దివ్యాంగులకు అవస్థలు తెచ్చిపెట్టారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజలకు పథకాలు అందకుండా అంతులేని అవినీతికి తెరలేపారన్నారు. ప్రస్తుతం జగనన్న పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెడితే ఓర్వలేరని బాబు మనుమడికి మాత్రం ఇంగ్లిష్ మీడియం చదువులు కావాలన్నారు. పేదలు బాగుపడితే సహించలేని చంద్రబాబు రాష్ట్రంలో ఉండటం మనం చేసుకున్న దుర దృష్టమన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్‌లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, మాసపల్లిసాయికుమార్, గజ్జల శివ, సర్పంచ్ రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గద్దం శ్రీనివాసులు, నాయకులు చింతా గోవిందు, సుభాన్, గవ్వల రాధాకృష్ణ, రాగా ఈశ్వరయ్య, పామాల శంకరప్ప, కొండ్రెడ్డి రమణారెడ్డి, కత్తె పెద్దన్న, ఉడుముల రాము, పరంధామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ దెబ్బకు టీడీపీ ఖాళీ



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీచెరువు: వైఎస్సార్‌సీపీ దెబ్బకు గొల్లపల్లిలో టీడీపీ తుడిచిపెట్టుకు పోయిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గొల్లపల్లికి చెందిన ఎం.శ్రీనివాసులు, బాలాజీ నాయక్, అశోక్, నాగేంద్ర, వెంకట రమణ, చంద్రనాయక్, సోము, బాబు నాయక్, రవీంద్ర, వెంకటేశ్, వెంకటసుబ్బు, వెంకట నారాయణ, గంగులప్ప, శ్రీనివాసులు, హైదర్‌వలీ, గంగప్ప, ప్రభాకర్, కిష్టప్ప, రాజశేఖర్ రెడ్డి, జి.నరసింహులు, షంషేర్, వీరనారాయణ, అమీర్, మంజునాథ్, శేఖర్ దుద్దకుంట సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్లపల్లికి మాత్రమే హైవే నుంచి రూ.1.54 కోట్లతో రోడ్డు నిర్మించామన్నారు. అలాగే అంతర్గత రోడ్లకు రూ. కోట్లు వెచ్చించామని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ దామోదర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి , మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్‌రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, సర్పంచులు బాబా, రంగారెడ్డి, జగన్‌మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు రఘు, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

అమడగూరు: మండలంలోని జౌకలకొత్తపల్లి, ఇద్దేవాండ్లపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఉదయం 7 గంటలకే ప్రచారాన్ని ప్రారంభిస్తారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.